


బస్టాండ్‌లో నిలిచి ఉన్న బస్సులు


పాలమూరులో మూసి ఉన్న దుకాణాలు


బంద్‌తో నిర్మానుష్యంగా మారిన మహబూబ్‌నగర్ బస్టాండ్

సకలం బంద్

బీసీ సంఘాల బంద్‌కు అన్ని పార్టీల మద్దతు

- తెల్లవారుజామునే బస్టాండ్‌కు చేరుకున్న బీసీ సంఘాలు, పార్టీల నాయకులు
- డిపోలకే పరిమితమైన బస్సులు
- ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు
- స్వచ్ఛందంగా విద్యాసంస్థల మూసివేత
- మధ్యాహ్నం తరువాత పాక్షికంగా తెరుచుకున్న వ్యాపార, వాణిజ్య సముదాయాలు
- నారాయణపేటలో అన్ని పార్టీల ధర్నాలు

మహబూబ్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన తెలంగాణ బంద్ పాలమూరు, నారాయణపేట జిల్లాల్లో విజయవంతం అయ్యింది. ఈ బంద్ తెలంగాణ ఉద్యమం నాటి రోజులను గుర్తుకు తెచ్చింది. బంద్‌తో బస్సులన్నీ డిపోలకే పరిమితం అయ్యాయి. రహదారులన్నీ నిర్మాణుష్యంగా మారాయి. మహబూబ్‌నగర్‌లో తెల్లవారుజామున 5 గంటల నుంచే బీసీ సంఘాలు, పార్టీల నాయకులు రోడ్డుపైకి వచ్చేశారు. బస్టాండ్ ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. విద్యాసంస్థలు ముందుగానే బంద్‌కు మద్దతుగా పాఠశాలలకు సెలవు ప్రకటించాయి. వ్యాపార, వాణిజ్య సముదాయాలు కూడా మధ్యాహ్నం వరకు మూసివేశారు. ఆ తరువాత సగానికిపైగా దుకాణాలను తెరిచారు. మెడికల్ దుకాణాలు, ఆస్పత్రులను తెరిచారు. ఆటోలు అందుబాటులో ఉన్నాయి. అసలే దీపావళి పండగ సీజన్ కావడంతో బంద్ కారణంగా వస్త్ర, కిరాణం, మార్ట్ వ్యాపారులు ఇబ్బంది పడాల్సి వచ్చింది. మొత్తంగా బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలికారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ, టీడీపీ, వామపక్ష పార్టీలు మద్దతు తెలపడంతోపాటు బంద్‌లో పాల్గొన్నాయి. పోలీస్‌శాఖ భారీ బందోబస్తు ఏర్పాటుచేసింది. పండగ సమయంలో బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. బంద్ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. ఎస్పీ జానకి బస్టాండ్ వద్ద బందోబస్తును పర్యవేక్షించారు.

న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించాలి: బీసీ జేఏసీ నాయకుడు బెక్కెం జనార్దన్

బీసీల న్యాయమైన డిమాండ్ 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని బీసీ జేఏసీ నాయకుడు బెక్కెం జనార్దన్ డిమాండ్ చేశారు. ఉదయం 5 గంటలకే బీసీ సంఘాల నాయకులు బస్టాండ్ వద్దకు చేరుకుని ధర్నా చేపట్టారు. బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు, పార్టీలు మద్దతివ్వడం సంతోషకరమన్నారు. బీజేపీ మద్దతిస్తే సరిపోదని పార్లమెంట్‌లో బిల్లు పెట్టేలా ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు కొరమోని వెంకటయ్య, శ్రీనివాస్‌సాగర్, మున్నూరు రాజు, ప్రభాకర్, గంజిఎంకన్న, సారంగి లక్ష్మీకాంత్, చందూయాదవ్ పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ బస్టాండ్ ముందు ధర్నా చేస్తున్న బీసీ సంఘాలు, కాంగ్రెస్ నాయకులు

ఇచ్చేవాళ్లే ధర్నాలు చేయడం విడ్డూరం: శ్రీనివాస్‌గౌడ్

'ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రిజర్వేషన్‌లకు చట్టబద్ధత తేవాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్లమెంట్‌లో బిల్లు పెట్టేలా ఒత్తిడి తేవాలి. రిజర్వేషన్‌లు ఇవ్వాల్సిన ఈ రెండు పార్టీలే ధర్నాలో పాల్గొనడం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు తెల్లవారుజామున 5 గంటలకే బస్టాండ్ ముందుకు వచ్చారు. మాజీమంత్రి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్‌గౌడ్, గంజి ఎంకన్న, శివరాజు, తాటిగణేష్, ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.

టీడీపీ మద్దతు

టీడీపీ నాయకులు తెలంగాణ బంద్‌కు మద్దతుగా ధర్నాలో పాల్గొన్నారు బీసీ రిజర్వేషన్‌లు అమలుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బి చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతయ్యల పాల్గొన్నారు.

కాంగ్రెస్ బైక్ ర్యాలీ, ధర్నా

కాంగ్రెస్ నాయకులు బీసీ జేఏసీ నాయకులతో కలిసి తెల్లవారుజామున బస్టాండ్ ముందు ధర్నా చేపట్టారు. అనంతరం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించి వ్యాపార వాణిజ్య సముదాయాలను మూయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మునిసపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, సంజీవ్‌ముదిరాజ్, వినోద్‌కుమార్, ఎన్‌పీ వెంకటేశ్, సిరాజ్‌ఖాద్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో బీసీ రిజర్వేషన్‌లు అమలు చేస్తుంటే బీజేపీ, బీఆర్‌ఎస్ కాలరాసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సీజే బెనహర్, యాదగిరిగౌడ్, ఖాజాపాష, చిన్న, ప్రశాంత్ పాల్గొన్నారు.


మహబూబ్‌నగర్ బస్టాండ్‌లో ప్రయాణికుల పాట్లు


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


బస్టాండ్ ముందు బైఠాయించిన బీజేపీ నాయకులు


అంబేడ్కర్ చౌరస్తాలో ధర్నా చేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు


బంద్‌ను పర్యవేక్షిస్తున్న ఎస్పీ జానకి

నారాయణపేటలో..

నారాయణపేట జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన బీసీ బంద్ విజయవంతమైంది. కాంగ్రెస్, బీఆర్‌ఎస్, టీడీపీ, వామపక్ష పార్టీలైన సీపీఐఎంఎల్, మాస్‌లైన్, సీపీఎం నాయకులు వేకువజామునే రోడ్లపైకి వచ్చారు. తెరుస్తున్న దుకాణాలను మూయించారు. 167వ జాతీయ రహదారి నిర్మానుష్యంగా మారింది. మద్దూర్‌లోని పాత బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు రోడ్డుకు ఇరువైపులా, బీజేపీ నాయకులు ఆయా పార్టీల నడుమ కూర్చొని వినూత్న రీతిలో ధర్నా చేపట్టారు.



మద్యం టెండర్లు ధమాల్!

- 2023తో పోలిస్తే 40 శాతం తగ్గుదల
- ఉమ్మడి జిల్లాలో 227 దుకాణాలకు వచ్చిన దరఖాస్తులు 5,142 మాత్రమే
- ఎక్సైజ్ శాఖకు రూ.154 కోట్ల ఆదాయం
- ఈ నెల 23న లక్కీడిప్

6

వరి కోతలు ఆరంభం

- నారాయణపేట జిల్లాలో 71,063 హెక్టార్లలో సాగు
- 4,28,838 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా


కృష్ణ మండలం పారేవులలో వరి చేను కోస్తున్న మిషన్

నారాయణపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లాలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఈసారి అతిగా కురిసిన వర్షాలకు పత్తి, కంది పంటలు దెబ్బతినగా, వరి పంటకు కలిసొచ్చాయి. జిల్లా వ్యాప్తంగా 71,063 హెక్టార్లల్లో వరి నాటారు. అందులో సన్న రకం 56,082 హెక్టార్లలో, దొడ్డు రకం హెక్టార్లలో 14,981 సాగు చేశారు. క్వింటాల్‌కు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుండటంతో చాలా మంది సన్నాల సాగుకే మొగ్గు చూపారు.

గంటకు రూ.2,800

వరి కోత మిషన్‌కు గంటకు కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో రూ.2,200, బెల్టుమిషన్ యంత్రానికి గంటకు రూ.2,800 తీసుకుంటున్నారు. బెల్టు మిషన్ బురద ఉన్నా పంటను కోస్తుండటంతో దానికి అధిక ధర ఉంది. ఈ యంత్రం గంటకు అర ఎకరం పంట కోస్తుంది. కూలీలకు కూలి రూ.350 నుంచి రూ.400 వరకు పలుకుతుంది. ఎకరా పంటను 15 మంది కూలీలు ఒక రోజు కోస్తారు. కూలీల రేట్లు పెరిగి రైతులకు భారం కావడంతో యంత్రాలపైనే ఆధార పడుతున్నారు.

మూడు కేంద్రాలు ప్రారంభం

జిల్లాలో శుక్రవారం మూడు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కృష్ణ మండలం గుడేబల్లూర్‌లో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. గుడెబల్లుర్‌లో సింగింల్ విండో కేంద్రాన్ని ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ శ్రీను, మక్తల్‌లో సివిల్ సప్లయ్ డీఎం సైదుల్, పౌరసరఫరాల జిల్లా అధికారి బాల్‌రాజ్ కేంద్రాలను ప్రారంభించారు.

117 కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం

ధాన్యం కొనుగోలుకు జిల్లా వ్యాప్తంగా 117 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

మద్దతు ధర రూ.2,389

ధాన్యానికి క్వింటాల్‌కు మద్దతు ధర గ్రేడ్ 'ఏ' రకానికి రూ.2,389, గ్రేడ్ 'సీ' రకానికి రూ.2369 నిర్ణయించారు. సన్న రకాలకు అదనంగా రూ.500 బోనస్ చెల్లించనున్నారు. జిల్లాలో 4,28,838 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. అందులో సన్న రకం 3,32,589 మెట్రిక్ టన్నులు కాగా, దొడ్డు రకం 96,249 మెట్రిక్ టన్నులు వస్తుందని అధికారులు చెబుతున్నారు.


పోటీల సందర్భంగా విద్యార్థినుల విన్యాసం

ప్రారంభమైన ఎస్‌జీఎఫ్ వాలీబాల్ టోర్నీ

- రంగారెడ్డిపై నెగ్గిన పాలమూరు

6

కురుమూర్తి రాయుడికి అమరచింత పట్టు వస్త్రాలు

- ఉపవాస దీక్షతో వస్త్రాల నేత
- 60 ఏళ్లుగా ఆనవాయితీ
- 26న అలంకారోత్సవం రోజు సమర్పణ

7

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా చికెన్ సెంటర్స్ అసోసియేషన్
నేటి చికెన్ ధరలు

ఫామ్ లైవ్	: 125.00
హోల్ సేల్	: 124.00
డ్రెస్డ్	: 213.00
స్కిన్ లెస్	: 243.00

బీసీ బంద్‌లో అపశ్రుతి కాంగ్రెస్ నాయకుడికి గాయాలు

7

డీసీసీ అధ్యక్షులుగా సమర్థులనే ఎంపిక చేస్తాం

- ఏఐసీసీ పరిశీలకుడు నారాయణస్వామి


మాట్లాడుతున్న నారాయణస్వామి

మహబూబ్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సమర్థులనే డీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక చేస్తామని ఏఐసీసీ పరిశీలకుడు నారాయణ స్వామి అన్నారు. డీసీసీ అధ్యక్షుడి ఎంపిక కోసం శనివారం మహబూబ్‌నగర్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో అభిప్రాయ సేకరణ చేశారు. డీసీసీ కార్యాలయంలో మహబూబ్‌నగర్ అర్బన్‌కు సంబంధించి అభిప్రాయాలు తీసుకోగా, అనంతరం ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో హన్వాడ, మహబూబ్‌నగర్ రూరల్ మండలాల నాయకుల అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ ప్రతీ జిల్లా నుంచి ఆరుగురి పేర్లు ఫైనల్ చేసి ఈనెల 21న ఏఐసీసీకి నివేదిక ఇవ్వడం జరుగుతుందని, ఏఐసీసీ అధ్యక్షులను ఎంపిక చేస్తుందన్నారు. నారాయణపేట జిల్లాకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయం కూడా ఫోన్‌లో తీసుకున్నామని, మంత్రి శ్రీహరి అభిప్రా యం చెప్పారని గుర్తు చేశారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ అబ్జర్వర్ ఉజ్మాషాకీర్, తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లాకొత్వాల్, నాయకులు సంజీవ్ ముదిరాజ్, మన్నె జీవన్‌రెడ్డి, మల్లు నర్సింహారెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, ఆనంద్‌కుమార్‌గౌడ్ హర్షవర్ధన్‌రెడ్డి, మారెపల్లి సురేందర్‌రెడ్డి, వినోద్‌కుమార్, ఎన్‌పి వెంకటేశ్, జహీర్‌అక్తర్, చంద్రకుమార్‌గౌడ్, వసంత, సీజే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వండి

మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి ఏఐసీసీ పరిశీలకుడు నారాయణస్వామిని కోరారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలో దరఖాస్తు చేసుకున్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...
ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.
మహబూబ్‌నగర్ : 9985411175, 9985403259
నాగర్‌కర్నూల్ : 9985410905
వనపర్తి : 9985403242
గద్వాల : 9985403238
నారాయణపేట : 9985411463
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9985411365

ద్వాదశ దినకర్మ



జననం : 20-09-1949
మరణం : 08-10-2025
కీ॥శే॥ ఆల బాలవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్
గ్రా., అన్నసాగర్, మం. భూత్పూర్, జిల్లా : మహబూబ్‌నగర్
జన్మజన్మలకు మరుపురాని మహోన్నతమూర్తిగా ఉన్నతమైన వ్యక్తిత్వంతో అజరామరమైన కీర్తిగావించి. మా అందరి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసి, అందరి హృదయాలలో చెరగని జ్ఞాపకాలు మిగిల్చి, సుస్థిరమైన ముద్ర వేసిన మా ఆదర్శదైవం అనేక మంది జీవితాలను స్పర్శించిన వెచ్చదనం, జ్ఞానం మరియు సేవ యొక్క వారసత్వాన్ని మిగిల్చారు. ఆయన ఉనికి మార్గదర్శకత్వం మమ్ములను వీడి దైవ సన్నిధికి చేరిన మీ మధుర స్మృతులు మా హృదయాలలో పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...
శోకతప్తహృదయాలతో...
భార్య : ఆల సుభాషిణమ్మ
కుమారుడు - కోడలు : ఆల శ్రీకాంత్ రెడ్డి - లావణ్య
కూతురు - అల్లుడు : సరోజిని - తూము లక్ష్మికాంత్ రెడ్డి
మనుమండ్లు : ఆల అద్వైత్ రెడ్డి, తూము క్రిషయ్ రెడ్డి
మనుమరాలు : తూము అశ్విక
మరియు ఆల కుటుంబ సభ్యులు & బంధుమిత్రులు
కార్యస్థలం : తేది: 19-10-2025 ఆదివారం నాడు ఉదయం 11:30 గంటల నుండి మా స్వగృహం గ్రా. అన్నసాగర్, మం. భూత్పూర్, జిల్లా : మహబూబ్‌నగర్ నందు ద్వాదశ దినకర్మ కార్యక్రమము జరుగును. సెల్: 9980159036

కందూరులో ఘనంగా తల్లిదండ్రులకు పాదపూజ



కందూరు పాఠశాలలో తల్లిదండ్రుల పాదుకపూజ చేస్తున్న విద్యార్థులు

మూసాపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): అడ్డాకుల మండలం కందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాతృదినోత్సవం సంద ర్భంగా తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కనిపెంచిన తల్లిదండ్రులు దేవుళ్లతో సమానం.. జన్మనిచ్చిన తల్లిదం డ్రులకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని వందేమాతరం రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రుల కాళ్లను తాంబూలాల్లో పెట్టి కడిగి నమస్కరించి పూజలు చేశారు. పాఠశాల హెచ్ఎం మురళీధర్, వందేమాతరం జిల్లా సమన్వయకర్త రవీందర్‌రె డ్డి, శతశాతం సమన్వయకర్తలు అనీల్ భగవత్, సోంభూపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీకాంతశర్మ, జనార్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్, జయశ్రీ, విజయ్, శ్రీదేవి, గోపాల్, నాగమణి, అనిత తదితరులు ఉన్నారు.

వీపనగండ్లలో ఇంటిపై పడిన పిడుగు

- కాలిపోయిన టీవీలు, ఫ్యాన్లు

వీపనగండ్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన బత్తుల బాలస్వామి ఇంటి చివరన శుక్రవారం రాత్రి పిడుగు పడింది. రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురుస్తుండగా భారీ శబ్దంతో బాలస్వామి ఇంటి పైకప్పు చివరన పిడుగు పడటంతో పాక్షికంగా దెబ్బతింది. గోడలకు ఉన్న విద్యుత్ బోర్డులు ఊడి కింద పడిపోయాయి. చుట్టుపక్కల ఇళ్లలోనూ అక్కడక్కడ ఫ్యాన్లు, టీవీలు కాలిపోయాయి. భారీ శబ్దంతో పిడుగు పడటంతో ఆ చుట్టూ పక్కల వారు గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. చెట్లపై పిడుగులు పడటం చూసాం, కాని ఇంటిపై పడడం ఇప్పుడు చూస్తున్నామని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గ్రామస్థులందరు వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఇసుక డంపు సీజ్



ఇసుక డంపును పరిశీలిస్తున్న తహసీల్దార్, సిబ్బంది

పెబ్బేరు రూరల్ అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని రామపురం గ్రామ శివారులో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులను శనివారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. అక్రమంగా నిల్వ చేసి విక్రయిస్తున్న సుమారు 12 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను నిల్వ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ మురళి గౌడ్ హెచ్చరించారు.

వచ్చే నెలలో జైహో 3వ జాతీయ సమ్మేళనం

» అమ్రాబాద్‌లో జాతీయ సమ్మేళనం కరపత్రం విడుదల



మైనార్టీ నాయకులతో కలిసి జయహో 3వ జాతీయ సమ్మేళనం కరపత్రాన్ని విడుదల చేస్తున్న లక్ష్మీశ్వర్

అమ్రాబాద్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : వచ్చే నెల 8, 9వ తేదీలలో హైదరాబాద్‌లో జరగనున్న జైహో 3వ జాతీయ స మ్మేళనాన్ని విజయవంతం చేయాలని జైహో(జై భారత్ అసోసియేషన్ ఫర్ ఇంటిగ్రెటీ హర్మోని అండ్ వన్‌నెస్) రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీశ్వర్ కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలో సమ్మేళనం కర పత్రాలను శనివారం విడుదల చేశారు. నవంబరు 8, 9వ తేదీలలో హైదరాబాద్‌లోని ఎల్బీనగర్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి మతాలకతీతంగా ప్రతీ ఒక్కరు పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పంబాల రాజు, ఇస్మాయిల్, కొయ్యల వెంకటేష్, అలీ అహ్మద్, తాజుద్దీన్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

మూర్ఛ వ్యాధితో పొలంలో రైతు మృతి

పెద్దకొత్తపల్లి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రైతు జంగం చిన్న నిరంజన్(60) మూర్ఛవ్యాధితో తన పొలంలో మృతి చెందాడు. ఈ సంఘటన పెద్దకొత్తపల్లి మండలం దేవునితిర్మలాపూర్‌లో శనివారం చోటుచేసుకున్నది. వ్యవసాయ పొలంలో మినుము పంటకు నల్లాలు మార్చేందుకు వెళ్లిన ఆయన మూర్ఛవ్యాధి కారణంగా ఫిట్స్ రావడంతో అక్కడికక్కడే చనిపోయినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతుడికి భార్య పార్వతమ్మ ఉండగా, సంతానం లేదని ఆ గ్రామస్థులు తెలిపారు.

వివేక్ గ్యాస్ట్రో ఆసుపత్రి ఎదుట

బాధితుల ఆందోళన

» తప్పుడు రిపోర్టు ఇచ్చారంటూ ఫిర్యాదు



పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన బాధితుడి బంధువులు

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం), అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): హెచ్‌బీఎస్‌ఏజీ వ్యాధి లేకపోయినా ఉన్నట్లు తప్పుడు రిపోర్టు ఇచ్చారంటూ బాధితులు శనివారం వివేక్ గ్యాస్ట్రో ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా బాధితుడు రాజు మాట్లాడుతూ పిల్లలు కావాలని వివేక్ గ్యాస్ట్రో ఆసుపత్రిలోని టీనా సంతాన సాఫల్య కేంద్రానికి వెళ్లామని, అక్కడున్న ప్లాస్మా డయాగ్నోస్టిక్ సెంటర్‌లో అన్ని పరీక్షలు చేసి తనకు హెచ్‌బీఎస్‌ఏజీ పాజిటివ్ అని రిపోర్టు ఇచ్చారని ఆరోపించారు. ఇది వాస్తవం కాదని, హైదరాబాద్‌లోని విజయ డయాగ్నోస్టిక్ సెంటర్, అపోలో ఆసుపత్రితో పాటు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కూడా ఇదే పరీక్ష చేయిస్తే హెచ్‌బీఎస్‌ఏజీ నెగెటివ్ అని తేలిందన్నారు. అయితే తప్పుడు రిపోర్టు ఇవ్వడంతో తమ దాంపత్యంలో గొడవలు జరుగుతున్నాయని, తనకు అన్యాయం జరగడంతో మానసిక ఆవేదనతో పాటు ఆత్మహత్య చేసుకునేందుకు కూడా యత్నించానని ఆరోపించాడు. ఇలాంటి తప్పుడు రిపోర్టులు ఇచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం బాధితుడు టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మద్యం టెండర్లు ధమాల్..!

» 2023తో పోలిస్తే 40 శాతం తగ్గిన పరిస్థితి

» ఉమ్మడి జిల్లాలో 227 దుకాణాలకు 5142 వేల దరఖాస్తులు

» గతంలో కన్నా తగ్గిన 3484 అప్లికేషన్లు

» దరఖాస్తుల రూపంలో రూ.154.26 కోట్ల ఆదాయం

» ఈ నెల 23న లక్కీడిప్ ద్వారా దుకాణాల కేటాయింపు



దరఖాస్తు స్వీకరిస్తున్న ఎక్సైజ్ సీఐ వీరారెడ్డి

మహబూబ్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దీపావళి ముందు మద్యం టెండర్లు ఆశించిన స్థాయిలో పేలలేదు.. భారీగా ఆదాయాన్ని పెంచుకోవాలని టెండర్ల దాఖలుకు ఎక్కువ రోజులు సమయం ఇచ్చినా క్రితంతో పోలిస్తే ఆదాయం తగ్గింది. మద్యం టెండర్లలో వ్యాపారులు అంతగా ఆసక్తి చూపించలేదు. ముందునుంచే మందకొడిగా సాగగా చివరి రెండ్రోజులు ఊపందుకున్నా గతంతో పోలిస్తే వేలల్లో టెండర్ల సంఖ్య తగ్గిపోయింది. దాదాపు 40 శాతం అప్లికేషన్‌లు తగ్గిపోవడం గమనార్హం. 'ఆంధ్రజ్యోతి' ముందునుంచి చెబుతున్నట్లుగా మద్యం టెండర్లలో ఈసారి ఆంధ్ర వ్యాపారులు కనిపించలేదు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులు, రియల్ వ్యాపారులు అంతగా ఆసక్తి చూపకపోవడం, దరఖాస్తు ఫీజు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచడం వంటి కారణాలే మద్యం టెండర్లపై ప్రభావం చూపించాయి. శనివారం చివరి రోజు కావడంతో ఆయా జిల్లాలలో రాత్రి 10 గంటల వరకు కూడా టెండర్ల ప్రక్రియ కొనసాగింది. అయితే 2023లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో 8626 దరఖాస్తులు రాగా, ఈసారి మాత్రం అతికష్టంగా 5142 వేల మార్కును దాటగలిగింది. దరఖాస్తుల రూపంలో ప్రభుత్వానికి రూ.154.26 కోట్ల ఆదాయం సమకూరింది. గత పాలసీలో దరఖాస్తు ఫీజు తక్కువగా ఉన్నా అప్లికేషన్‌లు ఎక్కువగా రావడంతో రూ.172 కోట్ల ఆదాయం సమకూరింది. శనివారం ఒక్కరోజే 2407 దరఖాస్తులు రావడంతో అధికార యంత్రాంగం కాస్త ఊపిరి పీల్చుకుంది. ఈనెల 23న ఆయా జిల్లాల కలెక్టరేట్‌లలో కలెక్టర్ సమక్షంలో లక్కీడిప్ ద్వారా వ్యాపారులకు దుకాణాలను కేటాయించనున్నారు.

జిల్లా	దరఖాస్తులు 17వరకు	18న	మొత్తం
గద్వాల	467	256	723
నాగర్‌కర్నూల్	668	755	1423
వనపర్తి	294	379	673
మహబూబ్‌నగర్	883	661	1544
నారాయణపేట	423	356	779
మొత్తం	2735	2407	5142

ప్రారంభమైన ఎస్‌జీఎఫ్ వాలీబాల్ టోర్నీ



ప్రారంభోత్సవంలో పాల్గొన్న అన్ని జిల్లాల క్రీడాకారులు

రాజాపూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి 69వ ఎస్‌జీఎఫ్ బాలికల వాలీబాల్ టోర్నీమెంట్ మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలం తిరుమలాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల జట్లు పాల్గొన్నాయి. ముందుగా నిర్వాహకులు, నాయకులు ఎస్‌జీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. స్థానిక కేజీబీవీ విద్యార్థుల నృత్యాలు, బాలానగర్ మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థుల బృందం విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. 18, 19, 20 తేదీల్లో నిర్వహించే ఈ టోర్నమెంట్‌లో 12 మందితో కూడిన జట్టును ఎన్నుకొని, నవంబరు 13, 14, 15 తేదీల్లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు వరంగల్- హైదరాబాద్ జట్లు తలపడగా వరంగల్ విజయం సాధించింది. ఖమ్మం - నల్గొండ తలపడగా ఖమ్మం విజయం సాధించింది, నిజామాబాద్ - మెదక్ తలపడగా నిజామాబాద్ విజయం సాధించింది. మహబూబ్‌నగర్ - రంగారెడ్డి తలపడగా మహబూబ్‌నగర్ విజయం సాధించింది, కరీంనగర్ - హైద రాబాద్ తలపడగా కరీంనగర్ విజయం సాధించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శారదాబాయి, టోర్నమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ రాములు, నిరంజన్, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంఈవోలు సుధాకర్, మంజులదేవి, ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, ఇబ్రహీం, ఎంపీవో వెంకట్‌రాములు, నాయకులు శశికలారెడ్డి, యాదయ్య, రామకృష్ణగౌడ్, వెంకటేష్, శ్రీకాంత్‌రెడ్డి, రాఘు, శ్రీధర్, బచ్చిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

» జూనియర్ సివిల్ న్యాయాధికారి దమ్ము ఉపనిషధ్వని



మహిళా చట్టాల గురించి వివరిస్తున్న న్యాయాధికారి ఉపనిషధ్వని

కొల్లాపూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతీ మహిళ అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ న్యాయాధికారి దమ్ము ఉపనిషధ్వని అన్నారు. మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు కొల్లాపూర్ పట్టణంలోని కొత్త గ్రంథాలయం భవనంలో మునిసిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌రావు పర్యవేక్షణలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నారని, చట్టాలపై ప్రతీ మహిళ కనీస అవగాహన కలిగి ఉండాలని, మహిళల చట్టాలైన గృహ హింస, భరణం, పోక్సో చట్టం, పని చేసేచోట మహిళలను లైంగిక వేధింపులకు గురైతే వారికి రక్షణ చట్టం, బాల కార్మిక వ్యవస్థ నిషేధ చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, నిర్బంధ విద్యా హక్కు చట్టం, వరకట్న నిషేధ చట్టాల గురించి న్యాయవాదులతో కలిసి మహిళలకు న్యాయాధికారి అవగాహన కల్పించారు. ఈ సదస్సుకు న్యాయవాదులు శివారెడ్డి, కుంభకారి మోహన్ లాల్, ముబీన్, మహిళా న్యాయవాది రేణుక, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేష్, ఎస్ఐ ఎ చంద్రారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా సీడబ్ల్యూ ఛైర్‌పర్సన్ లక్ష్మణ్ రావు హాజరై బాలల సంరక్షణ చట్టాల గురించి తెలిపారు. వారితో పాటు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్లు మేఘశ్యాం, విశ్వనాథ్, గ్రామిక వికాస కేంద్రం కో ఆర్డినేటర్ తిరుపాలు, మెప్మా కోఆర్డినేటర్ సయ్యద్ ఫరూక్ పాషా, లోక్ అదాలత్ సిబ్బంది, భోగ హరికృష్ణ, న్యాయ శాఖ సిబ్బంది పారా లీగల్ వలంటీర్ మధుసూదన్ హాజరయ్యారు.

మహిళలపైకి దుసుకెళ్లిన ట్రాక్టర్

- ఒకరి మృతి, మరొకరికి గాయాలు



అనంతమ్మ (ఫైల్)

ఊట్కూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): అదుపు తప్పిన ట్రాక్టర్ మహిళలపైకి దూసుకెళ్లడంతో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. ఈ సంఘటన నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలోని నిడుగుర్తి గ్రామంలో శనివారం ఉదయం చోటు చేసుకుంది.

ఊట్కూర్ ఎస్ఐ రమేష్ కథనం ప్రకారం... నిడుగుర్తి గ్రామానికి చెందిన అనంతమ్మ (75) శనివారం ఉదయం పెరుగు తీసుకోవడానికి ఇంటి వెనుకాల ఉన్న సదువు కృష్ణరెడ్డి ఇంటికి వెళ్లింది. అదే సమయంలో అక్కడే ఉన్న కృష్ణారెడ్డి కుమార్తె మంజుల కనిపించడంతో ఇంటి ముందు కూర్చొని మాట్లాడుతున్నారు. అక్కడే ఉన్న ఆయన అల్లుడు సదువు అంజనేయులు ఇంటి వద్ద ఉన్న ట్రాక్టర్‌ను పొలం పనుల కోసం తీయగా, అదుపు తప్పి ఒక్కసారిగా అనంతమ్మ, మంజులపైకి దూసుకెళ్లింది. దీంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఇద్దరిని నారాయణపేట ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే అనంతమ్మ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

మంజులకు కాళ్లకు గాయాలు కావడంతో ఆమెను మెరుగైన చికిత్స కోసం మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అనంతరం అనంతమ్మ మేనల్లుడు రామకృష్ణారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు గ్రామంలో విచారణ చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

పేరుకే ఫిల్టర్ నీరు

» అపరిశుభ్రమైన ట్యాంకుల్లో నింపి అమ్మకాలు

» లైసెన్సులు లేకుండా వీధికొకటి వెలుస్తున్న కేంద్రాలు

» నీటిని ఫిల్టర్ చేస్తున్నట్లు కనపడని ఆనవాళ్లు

» పట్టించుకోని అధికారులు

గద్వాల క్రైం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఫిల్టర్ చేయకుండానే దర్జాగా మినరల్, ఫిల్టర్ వాటర్ అని పేర్లు పెట్టి ప్రజలను రోగాల బారిన పడేస్తున్నారు. నెల నెలా ముడుపులు ముట్టడంతో ఒక్క అధికారి కూడా తనిఖీ చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రతీ ఏరియాలో వాటర్ ప్లాంట్లను ఎలాంటి లైసెన్సు లేకుండానే సాధారణ నీటిని అమ్ముతున్నారు. పట్టణంలోనే దాదాపు 150కి పైగా ఉన్న వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. వీటిలో ఎలాంటి ఫిల్టర్ చేసే సదుపాయం లేకున్నా కూడా పైపులద్వారా క్యాన్‌లలో పోసి దర్జాగా విక్రయిస్తున్నారు.

అనుమతి తప్పనిసరి

వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చే యాలంటే మునిసిపల్ ఇంజనీ రింగ్ సెక్షన్ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఇలాంటివి గద్వాలలో కేవలం ఒకటో, రెండో ఉన్నట్లు తెలుస్తుంది. అది కూడా ఏటా రెన్యూవల్ పొంది ఉండాలి. అయినప్పటికీ రోజుకో కేంద్రం కొత్తది వెలుస్తూనే ఉన్నది. గతంలో ఉన్న మునిసిపల్ అధికారుల నుంచి మొదలుకొని ప్రస్తుతం ఉన్న వారు కూడా వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఇళ్లలోనే బోర్లు వేసి నిర్వహణ

వాల్టా చట్టానికి తూట్లు పడేలా గద్వాల వాట ర్‌ప్లాంట్ నిర్వాహకులు ప్రవర్తిస్తున్నారు. ఇంటిలో తమకు కావాల్సిన నీటి కొరకు బోర్లు వేసుకుంటు న్నారు. బోరు నీటి ద్వారానే అనుమతులు లేకుండా నేరుగా వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి నీటిని అమ్ముకుంటున్నారు. వాటర్‌ప్లాంట్ కోసం కమర్షియల్ ట్యాక్స్‌ను చెల్లించడంతో పాటు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. ఇవేవి ఏర్పాటు చేసుకోకుండానే కొత్తవి వెలుస్తున్నాయి. కాగా బిందెకు రూ.8, క్యాన్‌లకు రూ. 10, 25 లీటర్ల క్యాను రూ. 15, కూల్ క్యాన్ రూ. 50 చొప్పున విక్రయిస్తున్నారు. అంతేకాక ఆ నీటి యొక్క స్వచ్ఛతను పరిశీలించకుండానే ఎంతో కొంత రసాయన పదార్థాలను కలుపుతూ నీటిని తెల్లగా ఉండేటట్లు చేసి ప్రజలకు విక్రయిస్తున్నారు.



గద్వాలలో ఆటోలో తరలిస్తున్న ఫిల్టర్ నీరు

అనుమతులు తప్పనసరి..

గద్వాలలో అనుమతులు లేని వాటర్‌ప్లాంట్లపై చర్యలు తీసుకుంటాం. కలుషిత నీటిని, శుద్ధిచేయని నీటిని తాగడంతో రోగాలు వచ్చే అవకాశం ఉంది. కొత్తగా ఏర్పాటయ్యే వాటర్ ప్లాంట్లు తప్పకుండా మునిసిపల్ అధికారుల అనుమతి పొంది ఉండాలి. అనుమతి లేని వాటికి మెమోలు జారీ చేసి చర్యలు తీసుకుంటాం.

- జానకిరామ్‌సాగర్, మునిసిపల్ కమిషనర్, గద్వాల

కలుషిత నీరు ప్రమాదం



సర్వరోగాలకు ప్రధాన కారణం కలుషిత నీరే. వీటితో ఎన్నో వ్యాధులు సంబవించడానికి అవకాశం ఉంది. ముఖ్యంగా పెద్దవారి కంటే చిన్న పిల్లలలో కలుషిత నీరు తాగితే వీరేచనాలు, వాంతులు అవుతాయి. టైఫాయిడ్, పచ్చకామెర్లు, అమిబియాసిస్ తదితర వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. పెద్దవారిలో కూడా కలుషిత నీటివల్ల ఇబ్బందులు ఏర్పడుతాయి. ప్రతీ ఒక్కరు నీటిని వడబోసి తాగాలి.

- అభినాష్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు, గద్వాల

అభయుడి సన్నిధిలో భక్తుల సందడి

ఊర్కొండ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఊర్కొండపేట అభయాంజనేయ స్వామి ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. వరుస సెలవులు రావడంతో ఆలయానికి పరిసర ప్రాంత భక్తులతో పాటు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధికంగా తరలిరావడంతో ఆలయం పరిసరాలు కిక్కిరిశాయి. జై హనుమాన్ నామస్మరణతో మారుమోగాయి. స్వామి వారికి అర్చకులు తెల్లవారుజామున అభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించారు. భక్తులు దర్శనం అనంతరం సామూహిక వ్రతాలు నిర్వహించి అన్నదానం చేశారు. ఆలయ సిబ్బంది మారుతిరావు, వరలక్ష్మి, శ్రీశైలం, రవి కుమార్, అర్చకులు దత్తాత్రేయశర్మ, ప్రవీణ్‌శర్మ, మహేష్‌శర్మ, శ్రీనివాసశర్మ భక్తులు ఉన్నారు.

లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు



శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో దాచా లక్ష్మయ్య మనవరాలి తులాభారం స్వామికి సమర్పిస్తున్న దృశ్యం

తిమ్మాజిపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని అప్పాజీపల్లి శివారులో నరసన్నగుట్టపై వెలిసిన లక్ష్మీనరసింహస్వామికి భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వనపర్తి జిల్లా శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన దాచా లక్ష్మయ్య తన మనువరాలు తులాభారం నిర్వహించి లక్ష్మీనరసింహస్వామి, అంజనేయస్వామి ఆండాలమ్మ మహాలక్ష్మి అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించారు. వేద పండితులు గంగాధరశర్మ, అష్టోత్తర శతనామావళి పటిస్తూ పూజలు చేశారు. ఆలయ ఆవరణలో సత్యనారాయణస్వామి వ్రతాలు జరిపించారు.

అమరచింత బీసీ బంద్‌లో ఘర్షణ

» జెండా తొలగింపు వివాదంపై కాంగ్రెస్, వామపక్షాలు, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం

» పోలీసుల రంగ ప్రవేశంతో సద్దుమణిగిన గొడవ



ఘర్షణకు దిగిన కాంగ్రెస్, వామపక్ష, బీఆర్ఎస్ నాయకులు

అమరచింత, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ చేపట్టిన బంద్‌లో కాంగ్రెస్ వామపక్ష పార్టీలు బీఆర్ఎస్ మధ్య ఘర్షణ, తోపులాట జరిగినప ఘటన వనపర్తి జిల్లా అమరచింతలో చోటు చేసుకుంది. రాష్ట్ర బంద్‌లో భాగంగా మొదట కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, సీపీఐఎంఎల్ మాస్ లైన్ పార్టీలతో పాటు బీఆర్ఎస్ పార్టీ సైతం కలిసి బంద్ నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. తీరా ఉదయం బంద్ ప్రారంభమైన సమయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్, వామపక్షాలతో జతకట్టకుండా వేరుగా ర్యాలీ బందును చేపట్టారు. దీంతో అమరచింత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న కాంగ్రెస్ వామపక్ష పార్టీల మధ్యలో ఉన్న బీఆర్ఎస్ జెండాలను తొలగించడంతో ఘర్షణకు దారి తీసి తోపులాట వరకు వెళ్లింది. బీసీ రిజర్వేషన్ల విషయంలో మా వైఖరి కరెక్టు అంటూ టీఆర్ఎస్ వాదించగా... కాంగ్రెస్ వామపక్ష పార్టీలు మాత్రం మాదే కరెక్టు రిజర్వేషన్‌ల విషయంతో చిత్తశుద్ధిగా పోరాడుతున్నామని వాగ్వాదానికి దిగారు.

దీంతో ఇరువర్గాలు తోపులాడుతుండగా ఎస్ఐ స్వాతి పోలీస్ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి వచ్చి ఆయా పార్టీల నాయకులను చెదరగొట్టారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు కొద్ది దూరంలో రహదారిపై బైఠాయించి ధర్నా చేయగా, కాంగ్రెస్ వామపక్ష పార్టీల నాయకులు మరికొద్ది దూరంలో ధర్నాకు పూనుకున్నారు. మరికాస్త దూరంలో బీజేపీ నాయకులు సైతం రిజర్వేషన్‌కు మద్దతుగా వేరుగా ధర్నా చేపట్టారు. ఒకే అంశంపై అమరచింత ప్రధాన రహదారిపై వేర్వేరుగా బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, వామపక్ష పార్టీల నాయకులు ధర్నాలు చేయడంతో ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐ శివకుమార్, అమరచింత, ఆత్మకూరు ఎస్ఐ స్వాతి, నరేందర్, పోలీస్ సిబ్బంది కలిసి భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

పోలీసును దూషించిన ఇద్దరిపై కేసు నమోదు

కోస్గి రూరల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): విధుల్లో ఉన్న ఏఎస్ఐని దూషించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదైంది. నారాయణపేట జిల్లా కోస్గి ఎస్ఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం... ఈనెల 17 రాత్రి సమయంలో స్థానిక రామాలయం చౌరస్తాలో పెట్రోలింగ్ చేస్తున్న ఏఎస్ఐ రాంచందర్‌ను జాదవరావుపల్లి గ్రామానికి చెందిన విస్లావత్ రవీందర్, కొమ్మూర్ తండాకు చెందిన రమేష్ నాయక్‌లు మద్యం మత్తులో దూషించి ఏఎస్ఐ విధులకు ఆటంకం కలిగించారు. ఎంత వారించినా వినకుండా ఏఎస్ఐపై దాడికి యత్నించారు. ఏఎస్ఐ ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

క్రీడల్లో బాలికలను ప్రోత్సహించాలి

» ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్‌పీ వెంకటేశ్

» అస్మిత-ఖేలో ఇండియా కిక్‌బాక్సింగ్ సిటీ లీగ్ పోటీలు ప్రారంభం



అస్మిత-ఖేలో ఇండియా కిక్‌బాక్సింగ్ సిటిలీగ్ పోటీలను ప్రారంభిసున్న ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్.పి.వెంకటేశ్

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): క్రీడల్లో బాలికలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్‌పీ వెంకటేశ్ అన్నారు. శనివారం నగరంలోని ఇండోర్ స్టేడియంలో మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అస్మిత-ఖేలో ఇండియా ఉమెన్స్ కిక్ బాక్సింగ్ సిటీ లీగ్ పోటీలను ఎన్‌పీ వెంకటేశ్, డీవైఎస్‌వో శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. టోర్నీకి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు జగిత్యాల, రంగారెడ్డి, హైదరాబాద్, సిరిసిల్ల జిల్లాల క్రీడాకారులు హాజరయ్యారు. జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి కురుమూర్తి గౌడ్, కిక్‌బాక్సింగ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, మహిపాల్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, రవినాయక్, కోచ్‌లు, రెఫరీలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా...

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అస్మిత-ఖేలో ఇండియా ఉమెన్స్ కిక్‌బాక్సింగ్ సిటీ లీగ్ పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. టోర్నీలో మహబూబ్‌నగర్ జిల్లా క్రీడాకారులు 31 బంగారు, 15 సిల్వర్, 11 కాంస్య పతకాలు సాధించి సత్తాచాటారు. నాగర్‌కర్నూల్ జిల్లా 4 బంగారు, 3 సిల్వర్, 9 కాంస్య, వనపర్తి 2 బంగారు, 2 సిల్వర్, 9 కాంస్య పతకాలు సాధించారు.

క్రైం కార్నర్

డీసీఎంను ఢీకొట్టిన కారు

» ఇద్దరి మృతి » పెబ్బేరు బైపాస్ రోడ్డులో ఘటన

పెబ్బేరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ సమీపంలోని కొత్తకోట బైపాస్ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున డీసీఎంను వెనుక నుంచి కారు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు మృతి చెందారు. ఎస్‌ఐ గంగిరెడ్డి యుగేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్‌కు చెందిన మనీష్(24), నాగరాజు(23), విశాల్, రాజేష్‌లు హైదరాబాద్‌లో స్థిరపడి శుభకార్యాల వేడుకల్లో బ్యాండ్‌మేళం వాయిస్తూ జీవనం కొనసాగించేవారు. అందులో భాగంగానే హైదరాబాద్ నుంచి కర్నూల్‌కు కారులో బయలుదేరారు. పెబ్బేరు సమీపంలోకి రాగానే హైదరాబాద్ నుంచి డోన్‌కు వెళుతున్న ట్రాన్స్‌పోర్టు డీసీఎంను వారు ప్రయాణిస్తున్న కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందుభాగంలో కూర్చున్న మనీష్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు క్షతగాత్రులు డ్రైవర్ నాగరాజు, విశాల్, రాజేష్‌లను వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి డ్రైవర్ నాగరాజు కూడా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మరో ఇద్దరు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను బాధిత కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య


వెంకటేష్ (ఫైల్)

హన్వాడ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఉరి వేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ వెంకటేష్ కథనం ప్రకారం.. హన్వాడకు చెందిన వెంకటేష్ (43) శుక్రవారం రాత్రి ఇంట్లో తిని సమీపంలోని తన కట్టెల షాప్‌కు వెళ్లాడు. శనివారం ఉదయం ఇంటికి రాక పోవడంతో భార్య సుకన్య కట్టెల షాప్‌కు వెళ్లి చూడగా ఉరి వేసుకొని మృతి చెంది కనిపించాడు. అప్పులు బాధతో పాటు అనారోగ్య సమస్యతో ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య సుకన్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌ఐ తెలిపారు.

మాజీ సర్పంచ్..


నల్గొండ కృష్ణ (ఫైల్)

ఆత్మకూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆత్మకూరు మండల పరిధిలోని గుంటిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఆత్మకూరు ఎస్‌ఐ నరేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కృష్ణ, చెన్నమ్మ దంపతులు కొంతకాలం నుంచి హైదరాబాద్‌లో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల కాలంలో గ్రామానికి వచ్చారు. ఈ నేపథ్యంలో భార్యతో గొడవపడి మాజీ సర్పంచ్ నల్గొండ కృష్ణ (55) వెళ్లిపోయాడు. ఎంత వెతికిన దొరకకపోవడంతో ఈ నెల 15వ తేదీన ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు చేశారు. కృష్ణ గ్రామంలోని శ్మశాన వాటికలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆత్మకూరు ఎస్‌ఐ నరేందర్ తెలిపారు. భార్య చెన్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

అదృశ్యమైన వృద్ధుడి మృతి

వెల్దండ, అక్టోబరు 18 : మండలంలోని కొట్ర గ్రామానికి చెందిన పొనుగోటి అర్జున్‌రావు (65) శనివారం మృతిచెంది కనిసించినట్లు పోలీసులు తెలిపారు. నాలుగురోజుల క్రితం ఆయన ఇంటి నుండి వెళ్లిపోగా కుటుంబసభ్యుల ఫిర్యాదుతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. శనివారం గ్రామంలోని పాఠశాల వెనుక అర్జున్‌రావు మృతిచెంది ఉన్నట్లు గ్రామస్థులు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి..

భూత్పూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : భార్యాభర్తలు చిన్నపాటి గొడవ పడగా, క్షణికావేశంలో పురుగుల మందుతాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శనివారం మండలంలోని పోతులమడుగు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన చాకలి కాశీం (40) అనే వ్యక్తి ఈనెల 16న ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. మృతుడు మండలంలోని గోపన్నపల్లి గ్రామానికి చెందిన కోట్ల నారాయణ దగ్గర పాలేరుగా పనిచేస్తుండేవాడు. మృతుడికి భార్య సుజాత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌ఐ చంద్రశేఖర్ తెలిపారు.

బీసీ బంద్‌లో అపశ్రుతి
కాంగ్రెస్ నాయకుడికి గాయాలు


గాయపడిన సూర్యప్రకాష్

మరికల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లా మరికల్ మం డల కేంద్రంలో శనివారం నిర్వహించిన బీసీ బంద్‌లో పాల్గొన్న కాంగ్రెస్ నా యకుడికి గాయాలయ్యాయి. కాంగ్రెస్ నాయకులు పట్టణంలోని ఓ టిఫిన్ సెం టర్‌ను మూయించడానికి వెళ్లగా రోడ్డు అంచున నిలబడి బంద్‌ను పర్యవేక్షిస్తు న్న పార్టీ నాయకుడు సూర్యప్రకాష్‌ను వేగంగా వచ్చిన బైక్ ఢీకొట్టి వెళ్లిపో యింది. ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయాలు కాగా, కాలు విరిగింది. ప్రథమచికిత్స అనంతరం 108లో జిల్లా ఆసుపత్రికి తరలించారు.

విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి

వెల్దండ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని రాచూరుతండాకు చెందిన పకీరా అను రైతుకు చెందిన కాడెద్దు శనివారం విద్యుదాఘాతంతో మృతిచెందింది. వ్యవసాయ పొలంలో మేస్తున్న ఎద్దుకు ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తాకడంతో అక్కడికక్కడే మృతిచెందింది. ఎద్దు విలువ సుమారు రూ.70 వేల వరకు ఉంటుందని బాధిత రైతు తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

» రూ. లక్షా 27వేలు నగదు స్వాధీనం

» 5 బైకులు, 12 సెల్‌ఫోన్లు, 12 మందిపై కేసులు నమోదు

నాగర్‌కర్నూల్ క్రైం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : పేకాట స్థావరంపై కదాడి చేసి లక్షా 27వేలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ గోవర్ధన్ శనివారం తెలిపారు. వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్సు డిపో ఎదురుగా ఒక ఇంట్లో శుక్రవారం అర్ధరాత్రి పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకుని వల పన్ని పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. 12 బైకులతో పాటు ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనపర్చుకున్నట్లు ఆయన తెలిపారు. 12 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత


ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసిన ఎస్‌ఐ

మాగనూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లా మాగనూరు మండలంలోని నేరడ్‌గంలో అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై అశోక్‌బాబు తెలిపారు. శనివారం ఉదయం నేరడ్‌గం వాగు నుంచి నాలుగు ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని స్టేషన్‌కు తరలించామన్నారు. వాహన డ్రైవర్లు దేవర కురుమప్ప, ఆకుల రాజుమియా, ఎర్ర బుజ్జప్ప, సురేశ్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కురుమూర్తి రాయుడికి
అమరచింత పట్టు వస్త్రాలు

» ఉపవాస దీక్షతో నేత పని చేయడం ఆనవాయితీ

» 60 ఏళ్లుగా కొనసాగుతున్న పరంపర

» 26న అలంకారోత్సవం రోజు సమర్పించనున్న పట్టు వస్త్రాలు


అమరచింత మార్కండేయ ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మగ్గం

అమరచింత, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు అమరచింత పట్టు వస్త్రాలు సమర్పించడం అనాదిగా వస్తున్న ఆచారం. బ్రహ్మోత్సవాల్లో మొదటి ఘట్టమైన అలంకారోత్సవం రోజు పట్టు వస్త్రాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి కాంచన గుహలో కొలువుదీరిన కురుమూర్తి రాయుడు, పద్మావతి అమ్మ వార్లకు సమర్పించనున్నారు. ఇందుకు గాను పద్మశాలీలు 15 రోజుల పాటు అత్యంత నిష్ఠతో ఉపవాస దీక్షల మధ్య పట్టు వస్త్రాల నేత పనిని ప్రారంభించారు.

అనాదిగా అమరచింత పట్టు వస్త్రాలు

తెలంగాణ తిరుపతిగా పేరు గాంచిన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు అమరచింత పట్టు వస్త్రాలు సమర్పించడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ. ఈనెల 26న అలంకారోత్సవం, 28 ఉద్దాల మహోత్సవం నిర్వహిస్తారు. 65 ఏళ్ల క్రితం నుంచే కురుమూర్తి స్వామికి పట్టు వస్త్రాలు అందించడం ఆనవాయితీగా వస్తుంది. పట్టణానికి చెందిన కొంగరి చెన్నయ్య 65 సంవత్సరాల క్రితం అప్పట్లో స్వామి వారికి పట్టు వస్త్రాలు ఇస్తానని మొక్కుకోవడంతో ఆయన కుటుంబికులు బ్రహ్మోత్సవాల్లో పట్టు వస్త్రాలు సమర్పిస్తున్నారు.

వస్త్రాల తయారీ ఇలా...

శ్రీకురుమూర్తి రాయుడి పట్టు వస్త్రాల నేత పనిని అత్యంత నిష్ఠతో కొనసాగిస్తారు. నేత పని ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు స్వామి వారి పట్టు వస్త్రాల నేసే కార్మికులు ఎలాంటి మాంసాహారాలు తీసుకోకుండా ఉపవాస దీక్షల మధ్య నేత పనిని కొనసాగిస్తారు. ప్రతీ రోజు మగ్గం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు నేస్తారు. కురుమూర్తి స్వామికి పట్టు పంచె, పట్టు కండువా, పట్టు కోటు, అమ్మ వారికి మగ్గంపై నేసిన పట్టు చీర రవికె లను నిష్ఠతో నేస్తారు. ఇందుకు గాను పట్టు రేషం, జలతారు, పగడ, తదితర ముడిసరుకును ఉపయోగిస్తారు. తయారైన వస్త్రాలు ఈనెల 26వ తేదీన అలంకారోత్సవం రోజు అమరచింత నుంచి బాణసంచా, మంగళ వాయిద్యాల మధ్య ఊరేగింపుగా ఆత్మకూరు ఎస్‌బీఐ బ్యాంకుకు తరలిస్తారు. బ్యాంకులో పూజల అనంతరం కురుమూర్తి స్వామి బంగారు ఆభరణాలతో ఊరేగింపుతో పాటు అమరచింత నుంచి పట్టు వస్త్రాలు తీసుకువెళ్తారు. పద్మశాలి సంఘం వారు ముందస్తుగా డ్రిప్ ద్వారా ఎంపిక చేసిన నేత కార్మికులే అంచెలంచెలుగా స్వామి వారి వస్త్రాలను తీసుకెళ్లడం ఆనవాయితీ. రాత్రి స్వామి వారి అలంకరణతో పాటు అమరచింత పట్టు వస్త్రాలు కంచన గుహలోని కురుమూర్తి స్వామికి సమర్పిస్తారు.


ఉపవాస దీక్షలో ఉండి పట్టువస్త్రాలను నేస్తున్న నేత కార్మికులు

అనాదిగా వస్తున్న ఆచారాన్ని కొనసాగిస్తాం



కురుమూర్తి స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించడం అనాదిగా వస్తున్న ఆచారం. పద్మశాలి బంధువులందరం కలిసికట్టుగా ఈ సాంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. అత్యంత నిష్ఠతో పట్టు వస్త్రాల నేత పని సాగుతుంది. శ్రీశైలంలో సైతం ప్రత్యేక మగ్గం ఏర్పాటు చేసి అక్కడి స్వామికి అమరచింత పద్మశాలీలు వస్త్రాలను ప్రతీ ఏడాది సమర్పిస్తున్నారు. ఈ సంప్రదాయాలను భవిష్యత్తులోను కొనసాగుతాయి.

\- మహంకాళి శ్రీనివాసులు, చేనేత పారిశ్రామివేత్త, అమరచింత

అదృష్టంగా భావిస్తున్నాం



అత్యంత నిష్ఠతో నేస్తున్న కురుమూర్తి స్వామి పట్టు వస్త్రాల పనుల్లో తాను మగ్గంపై అంచు పట్టే సాయం చేస్తున్నాను. ఈ అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. పట్టు వస్త్రాల పనుల్లో అంచు పట్టడం, కండెలు చుట్టడం, పోగుల అతగడం తదితర పనులు చేయడం స్వామి వారి సేవలో ఉన్నట్లు భావిస్తా.

\- యాదగిరి భాగ్యమ్మ, నేత కార్మికురాలు

వేసవికి ముందస్తు ప్రణాళిక

» టీజీ ఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ నరసింహులు


ట్రాన్స్‌కో సిబ్బందితో కలిసి సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న టీజీ ఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్, సీఈ, ఎస్‌ఈ, డీఈలు

పాలమూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లాలో రాబోవు వేసవికాలంలో వోల్టేజీ, ఇతర విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు టీజీ ఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ నరసింహులు, సీఈ బాలస్వామి తెలిపారు. శనివారం జిల్లాలోని విద్యుత్ సమస్యలు, విద్యుత్ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, ఇతర సమస్యలు గుర్తించి పరిష్కరించేందుకు రాజాపూర్, బాలానగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. విద్యుత్ భవన్ ఆవరణలోని ట్రాన్స్‌కో 132/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ట్రాన్స్‌కో అధికారులతో కలిసి పరిశీలించారు. ఉమ్మడి జిల్లాలో 28 సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు అనుమతి ఉందని, అందులో ఈ వేసవికి 8 సబ్‌స్టేషన్ల మొదట పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. వేసవిలో రెప్పపాటు విద్యుత్ పోవటానికి వీలులేదనే పద్ధతిలో విద్యుత్ సరఫరా చేపట్టనున్నట్లు తెలిపారు. పిల్లల మర్రిలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ప్రణాళిక తయారైన అనంతరం పనులు చేపడుతామన్నారు. రబీలో రైతులకు ఏర్పడనున్న విద్యుత్ సమస్యలు, సబ్‌స్టేషన్లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఎక్కడ అవసరం ఉన్నాయో పరిశీలించామన్నారు. పోలేపల్లి, తిమ్మాజిపేట, నాగర్‌కర్నూల్ వరకు ప్రత్యేక లైనుతో లోడు తగ్గటంతో నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. నాణ్యమైన విద్యుత్‌ను అందజేయటానికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామన్నారు. సమావేశంలో ఎస్‌ఈ వెంకటరమేష్, డీఈటీ నవీన్‌కుమార్, డీఈలు లక్ష్మణ్‌నాయక్, చంద్రమౌళి, ఏడీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

జోగులాంబ ఆలయంలో టెండర్లకు ఆహ్వానం

అలంపూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): అలంపూర్ శక్తి పీఠమైన జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో వివిధ పనులకు సంబంధించిన టెండర్ల కోసం శనివారం ఆలయ ఈఓ దీప్తిరెడ్డి ప్రకటన విడుదల చేశారు. టెంకాయలు, పూజా సామగ్రి అమ్ముకొనుటకు, క్యాంటీన్ నిర్వహణ, దక్షిణ కాశీ వసతి గదుల నిర్వహణ, వడి బియ్యం సేకరణ, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుట, అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలు పోగు చేసుకొనుట, ఫొటోలు, క్యాసెట్లు తదితర వాటి టెండర్లకు సంబంధించిన ఈ నెల 27న బహిరంగ వేలం, నిర్వహించనున్నట్లు ఈవో పేర్కొన్నారు.

శ్రీవారి సముద్రంలో చేపల మృతిపై విచారణ

» జిల్లా మత్స్యశాఖ అధికారిణి రజని వెల్లడి

కొల్లాపూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : కొల్లాపూర్ మండలం సింగోటం శ్రీవారి సముద్రంలో ఈనెల 15వ తేదీన లక్షల రూపాయల విలువ చేసే చేపలు మృత్యువాత పడ్డ విషయం తెలిసిందే. 'చేపల మృతితో స్థానిక మత్స్యకారులకు నష్టం వాటిల్లిందని, చేపల మృత్యువాత వైజాగ్ జాలర్ల చేతివాటమేనా' అని ఆంధ్రజ్యోతి పత్రికలో ఈనెల 16న ప్రచురితం కావడంతో శనివారం సింగోటం శ్రీవారి సముద్రం పరిసరాలను క్షేత్రస్థాయిలో జిల్లా మత్స్యశాఖ అధికారి రజిని పరిశీలించారు. సింగోటం శ్రీవారి సముద్రంలో చేపల మృత్యువాత విషయంపై అక్కడున్న మత్స్యకారులతో ఆరా తీశారు. పరిసరాలన్నీ పరిశీలించి మత్స్యకారులు, జాలర్లు ఎక్కడి వారో వివరాలు తెలుసుకున్నారు. శ్రీవారి సముద్రంలో చేపల వేట ఎలా కొనసాగిస్తున్నారని, క్షేత్రస్థాయిలో జాలర్లతో జిల్లా మత్స్యశాఖ అధికారి మాట్లాడారు. చేపల మృత్యువాత పడ్డ అంశంపై దర్యాప్తు జరుపుతున్నామని, త్వరలోనే ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని ఆమె వెల్లడించారు.

ఐదు రోజుల తర్వాతే తీసుకురావాలి

» పాలెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కవిత

తాడూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : కూరగాయలు, ఆకుకూరలకు సంబంధించి రైతులు సాగు చేసే క్రమంలో క్రిమిసంహారక మందులు పిచికారి చేసిన ఐదు రోజుల తర్వాతనే మార్కెట్‌లోకి తీసుకొచ్చి విక్రయించాలని పాలెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కవిత సూచించారు. శనివారం మండలంలోని తుమ్మలసూగురు గ్రామంలో రైతులకు పెసర పంటపై అవగాహన కల్పించారు. వ్యవసాయ కళాశాల పాలెం శాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. రైతులకు సస్యరక్షణ మందుల అవశేషాల నిర్మూలనపై శిక్షణ, అవగాహన నిర్వహించారు. శాస్త్రవేత్తలు సూచించిన మేరకు మాత్రమే పురుగు మందులను పిచికారి చేయాలని, అధిక మోతాదులో ఎరువులను, కలుపు మందులను ఉపయోగించరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.కార్తీక్, వ్యవసాయ విస్తరణాధికారి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కాల్వలో పడిన వ్యక్తి

» కాపాడిన పోలీసులు, ఫైర్ సిబ్బంది


కాల్వలో పడిన బీజాపూర్‌వాసి తనుంజి


ప్రధాన కాల్వ వద్ద వ్యక్తిని కాపాడి బయటకు తీస్తున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది

ధరూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : చేపల వేటకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు ధరూరు మండలం గుడ్డెందొడ్డి గ్రామం సమీపంలో నెట్టెంపాడు-99 ప్యాకేజీ ప్రధాన కాల్వలో పడిన ఘటన శనివారం చోటుచేసుకుంది. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ధరూర్ ఎస్‌ఐ కొండా శ్రీహరి, ఫైర్ స్టేషన్ ఎస్‌ఐ రాకేష్ అక్కడికి చేరుకున్నారు. కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ గ్రామానికి చెందిన తనుంజి అనే వ్యక్తి కేటిదొడ్డి మండలం పాగుంట జాతరకు రంగుల రాట్నం వేయడానికి వచ్చాడు. తన తండ్రి శివాజీతో పాటు తమ్ముడిని వెంట పెట్టుకుని జూరాల జలాశయాన్ని చూసేందుకు గుడ్డెందొడ్డి గ్రామం వద్ద ప్రదాన కాల్వ వద్దకు వెళ్లాడు. కాల్వలో చేపల వేటకు వల విసరగా ప్రమాదశాత్తూ జారి సుమారు వంద పీట్ల లోతుగల కాల్వలో జారి పడిపోయాడు. దీంతో కుటుంబసభ్యులు స్థానికులకు సమాచారం అందించారు. ధరూర్ ఎస్‌ఐ కొండా శ్రీహరి, ఫైర్ స్టేషన్ ఎస్‌ఐ రాకేష్‌లు తమ సిబ్బందితో హై రిస్క్ చేసి తాళ్ల సహాయంతో సుమారు రెండు గంటల పాటు శ్రమించి వ్యక్తికి బయటికి తీశారు. వెంటనే అత్నన చికిత్స నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. సకాలంలో పోలీసులు, ఫైర్ సిబ్బంది స్పందించి వెంటనే అతనిని కాపాడటంతో గుడ్డెందొడ్డి గ్రామస్థులు వారిని సన్మానించారు.

శ్రీశైలం ప్రాజెక్టుకు
తగ్గిన వరద

గద్వాల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం ప్రాజెక్టుకు వరద తగ్గిపోయింది. శనివారం ప్రాజెక్టులోకి 31,145 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. కుడి వైపు విద్యుత్ ఉత్పత్తి నిలిపివేసి ఎడమ విద్యుత్ కేంద్రం ద్వారా 35,315క్యూసెక్కులు నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 215.80టీఎంసీలు కాగా ప్రస్తుతం 202.50 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాగా ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల గేట్లు మూతపడటంతో జూరాలకు 32వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో మాత్రమే వస్తుంది. ప్రాజెక్టు గేట్లను మూసివేసి విద్యుదుత్పత్తి ద్వారా 19,561 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. తుంగభద్ర నుంచి సుంకేసుల డ్యాంకు 5వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 2వేల క్యూసెక్కులను శ్రీశైలంకు విడుదల చేస్తున్నారు.

మెరుగైన విద్యుత్ అందించడమే లక్ష్యం

» నాగర్‌కర్నూల్ డివిజన్ ట్రాన్స్‌కో డీఈ శ్రీధర్‌శెట్టి


ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న డీఈ శ్రీధర్‌శెట్టి

వెల్దండ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : గ్రామాలలో మెరుగైన విద్యుత్‌ను అందించే లక్ష్యంతో ప్రజాబాట కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాగర్‌కర్నూల్ డివిజన్ ట్రాన్స్‌కో డీఈ శ్రీధర్‌శెట్టి అన్నారు. శనివారం ప్రజాబాటలో భాగంగా ఏడీ శంకరయ్యతో కలిసి శ్రీధర్‌శెట్టి వెల్దండలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్‌లను పరిశీలించారు. అవసరమైన చోట విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని, విద్యుత్ వైర్లు కిందకు వేలాడకుండా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ వారంలో మంగళ, గురు, శనివారాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తిస్తామని, వాటిని సకాలంలో పరిష్కరించేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏడీఈ శంకరయ్య, ఏఈ వెంకటేష్, లైన్‌మన్ లక్ష్మన్ ఉన్నారు.

రైస్ మిల్లుపై విజిలెన్స్ అధికారుల దాడులు

» 26,240 బస్తాల తేడా, వీటి విలువ రూ.2.25 కోట్లు

» క్రిమినల్ కేసు నమోదు చేస్తున్నట్లు ప్రకటన


శ్రీరామ రైస్ మిల్లు వద్ద విజిలెన్స్ అధికారులతో పాటు సివిల్ సప్లయ్ డీఎం, డీఎస్‌ఓలు

గద్వాల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): గద్వాలలోని శ్రీరామ రైస్ మిల్లుపై శనివారం హైదరాబాద్ నుంచి వచ్చిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఎస్పీ ఆనంద్ ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్, తహసీల్దార్, డీసీటీఓ, డీఎం విమల, డీఎస్‌ఓ స్వామి కుమార్ మిల్లును తనిఖీ చేశారు. భారీగా ప్రభుత్వం కేటాయించిన ధాన్యం తరలిపోయినట్లు తేలింది. శ్రీరామ రైస్ మిల్లుకు 2022-23లో 1,424 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించారు. దీనిని సీఎంఆర్ గా పెట్టకుండా కాలయాపన చేశారు. దీనిలో 912మెట్రిక్ టన్నుల ధాన్యం తేడా ఉన్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. గత ఖరీఫ్‌లో 1,570 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించగా అందులో 12మెట్రిక్ టన్నులు, ఖరీఫ్‌లో 1,074 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించగా, అందులో 125 మెట్రిక్ టన్నుల తేడా ఉన్నట్లు గుర్తించారు. దీనిని 26,240 బస్తాల ధాన్యంగా లెక్కించారు. వీటి విలువ రూ.2.25కోట్లు ఉంటుందని విజిలెన్స్ అధికారి తెలిపారు భారీగా తేడా ఉండటంలో క్రిమినల్ కేసు నమోదుకు సిఫారసు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా వారం రోజుల క్రితం అయిజ పట్టణంలో భారీగా పీడీయస్ బియ్యం లభ్యమైంది. దానిని తరలిస్తున్న ముఠాను విచారించగా, అనేక విషయాలు బహిర్గతం అయినట్లు తెలుస్తుంది.

అధికారులపై తీవ్ర ఒత్తిళ్లు

ప్రస్తుతం సివిల్ సప్లయ్‌కు కమిషనర్‌గా పోలీస్ శాఖకు చెందిన స్టీఫెన్ రవీంద్ర రావడంతో నిష్పక్షపాతంగా విచారణ జరుగుతుంది. తనిఖీకి వచ్చిన అధికారులపై ఒత్తిడి వచ్చిన వారు అంతే నిఖ్కచ్చిగా విచారణ చేసి వాస్తవ విషయాలు బహిర్గతం చేశారు. సీఎంఆర్ ధాన్యంపై అధికారులు ఉదాసీనంగా ఉండటంతోనే రైస్ మిల్లర్లు బయటి మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకొని వ్యాపారాలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఓ సివిల్ సప్లయ్ అధికారి వారితో అంటకాగుతూ.. హోటళ్లలో వారితో సమావేశాలు నిర్వహిస్తూ వారికి వత్తాసు పలుకుతుండటంతోనే రైస్ మిల్లర్లు ఇష్టానుసారంగా ధాన్యాన్ని విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.



న్యూస్ బాక్స్..

ఎమ్మెల్యే జీఎంఆర్ ఫోన్ హ్యాక్

భూత్పూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : దేవరకద్ర ఎమ్మెల్యే జీ.మధుసూదనరెడ్డి ఫోన్‌ను శనివారం సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసినట్లు ఎమ్మెల్యే ఒక ప్రకటనలో తెలిపారు. సైబర్ నేరగాళ్లు అర్జెంట్‌గా డబ్బులు పంపమని ఫేక్ మెస్సేజులు పెడుతున్నారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని ఎమ్మెల్యే సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

నేడు సీనియర్ సిటిజన్స్ కార్యాలయం ప్రారంభం

మహబూబ్‌నగర్ టౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : స్థానిక పారిశ్రామిక వాడలోని సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయాన్ని ఆదివారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు జగపతిరావు, నస్కంటి నాగభూషణం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు, పెన్షర్లు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొనాలని కోరారు.

నాణ్యమైన భోజనం అందించాలి

నవాబ్‌పేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని శనివారం మహిళా సమైఖ్య డీపీఎం అరుణ, ఎంపీడీవో జయరాములుతో కలిసి వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని లేదంటు చర్యలు తప్పవన్నారు. కుళ్లిన కూరగాయాలు కాకుండా ఎప్పటికప్పుడు తాజా కూరగాయలు వడ్డించాలన్నారు. ప్రిన్సిపల్ మాధవి పాల్గొన్నారు.

ట్రాక్టర్, బైకు ఢీ వ్యక్తికి గాయాలు

జడ్చర్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : జడ్చర్ల నుంచి గంగాపురం వెళ్లే దారిలో ప్రభుత్వ ఆసుపత్రికి సమీపంలో శనివారం ట్రాక్టర్, బైకు ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో బైకుపై ఉన్న పెబ్బేరు ప్రాంతానికి చెందిన తిరుపతయ్యకు తీవ్రంగా గాయపడగా, చికిత్స కోసం జడ్చర్ల ఏరియా ఆసుపత్రికి, అక్కడి నుంచి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. తిరుపతయ్య జడ్చర్లలోని స్నేహ దాణ పరిశ్రమలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.

భర్త వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య

జడ్చర్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : భర్త వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జడ్చర్ల మండలం శిఖర్‌గానిపల్లిలో చోటుచేసుకుంది. జడ్చర్ల సీఐ కమలాకర్ కథనం ప్రకారం.. గ్రామానికి చచెందిన మండ్ల శైలజ అలియాస్ గుడిసె లాస్య (27) శుక్రవారం ఇంట్లో ఉన్న దూలానికి చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మండ్ల శైలజకు మూసాపేట మండలం జానంపేటకు చెందిన గుడిసె వెంకటేశ్‌తో 2018లో వివాహం అయ్యింది. వివాహం సందర్భంలో వరకట్నంగా రూ.2 లక్షల నగదు, 10 తులాల బంగారం ఇచ్చారు. వీరికి ముగ్గురు మగ పిల్లల సంతానం కలిగి ఉండగా అనారోగ్యం కారణంగా మృతి చెందారు. అదనపు కట్నం తీసుకురావాలని, తల్లి పేరుపై ఉన్న భూమి విక్రయించి డబ్బులు తీసుకురావాలంటూ భార్యను భర్త వేధింపులకు పాల్పడుతుండేవాడు. దీంతో మూడు నెలల కిత్రం తల్లిగారింటికి వచ్చింది. మానసికంగా, శారీరకంగా భర్త వెంకటేశ్ వేధింపులకు గురి చేయడంతో మనస్థాపానికి గురైన ఆత్మహత్యకు పాల్పడిందని శైలజ తల్లి మండ్ల జయమ్మ శనివారం ఫిర్యాదు చేసిందని సీఐ తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ తెలిపారు.

బండరాళ్ల తరలింపుపై చర్యలు తీసుకోవాలి

మూసాపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : అడ్డాకుల మండలం కందూరు ఆలయ ఆవరణలోని గుట్టలో కొందరు ఆలయ అభివృద్ధి పేరిట ప్రకృతి బండరాళ్లు, పురాతన కాలం నాటి శిల్పసంపద, విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారని బీఆర్ఎస్ మండల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆలయ అవరణలోని గుట్టను వారు పరిశీలించి అక్రమంగా మైనింగ్‌కు పాల్పడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా మైనింగ్ చర్యలకు కారకులైన వారిపై చర్యలు తీసుకుని తవ్వకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీకాంత్, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, చంద్రమౌళి, జగదీశ్వర్ ఉన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలి

పాలమూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అన్ని రకాల రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం తక్షణమే రావలసిన బకాయిలు చెల్లించాలని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె.వామన్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంతో మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు 2024లో రిటైర్మెంట్ పొందారు. వారికి 2024 మార్చి నుంచి నేటి వరకు 18 నెలల నుంచి రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాల్సి ఉందన్నారు. ఉద్యోగులకు రావలసిన బకాయిలు ఇవ్వకుండా ఇతర పనులు విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెడుతున్నారని తెలిపారు.రిటైర్మెంట్ పొందిన ఉద్యోగులకు రావలసిన బకాయిలు ఇవ్వకపోతే ఆందోళన చేపడుతామన్నారు.



రాజాపూర్‌లో నిర్వహించిన బంద్‌లో పాల్గొన్న బీసీ నాయకులు


బస్సులు లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు


జడ్చర్లలో జరిగిన బంద్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

బంద్ ప్రశాంతం

- బంద్‌కు అన్ని పార్టీల మద్దతు
- 42శాతం రిజర్వేషన్ కోసం 9వ షెడ్యూల్‌లో చేర్చాలి
- మూతపడిన వ్యాపార సముదాయాలు
- ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులు


దుకాణాలు మూతపడటంతో వెలవెలబోతున్న క్లాక్ టవర్


మహబూబ్‌నగర్‌లో టీడీపీ నాయకుల ర్యాలీ


మహబూబ్‌నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న యాదవ సంఘం నాయకులు

పాలమూరు/మహబూబ్‌నగర్ విద్యావిభాగం / పాలమూరు యూనివర్సిటీ/జడ్చర్ల/ భూత్పూర్/రాజాపూర్/ నవాబ్‌పేట/గండీడ్/మహ్మదాబాద్/కోయిలకొండ/మిడ్జిల్/హన్వాడ/మహబూబ్‌నగర్ రూరల్/బాలానగర్/మూసాపేట/ చిన్నచింతకుంట అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు కోసం 9వ షెడ్యూల్‌లో చేర్చాలని వామపక్ష పార్టీలు సీపీఎం, సీపీఐ, మాస్‌లైన్, టీఎఫ్‌టీయూ సబ్బండ ప్రజా సంఘాలు ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం బీసీ జేఏసీ చేపట్టిన బంద్‌లో పట్టణంలో వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాల ప్రతినిధులు పట్టణంలో ర్యాలీ చేపట్టి, అంబేడ్కర్ చౌరాస్తాలో నిరసన చేపట్టారు. గడియారం చౌరస్తా, తెలంగాణ చౌరస్తా, పండగ సాయన్న అడ్డా, అంబేడ్కర్ చౌరస్తా తదితర చోట్ల నిరసన సభలు చేపట్టారు. సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్, మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాంచందర్, టీఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి యస్‌ఎం ఖలీల్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ల కోసం 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. నాయకుడు హనీఫ్, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, కిల్లె గోపాల్ మాట్లాడుతూ 42శాతం రిజర్వేషన్లపై 9వ షెడ్యూల్‌లో చేర్చి కేంద్రం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. సీఐటీయూ కురుమూర్తి, టీయూసీఐ వెంకటేష్, సురేష్, పద్మావతి, విజయకుమార్, పాషా, జలాల్, ఖమర్‌అలీ, తిరుమలయ్య, చంద్రకాంత్, ఆదివిష్ణువర్ధన్, భరత్ పాల్గొన్నారు.

● కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పిస్తామని మోసం చేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయం నుంచి పట్టణంలోని బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ బస్‌స్టాండ్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు రమేష్, పాండురంగారెడ్డి, కొండా బుచ్చిరెడ్డి, రాములు, అంజయ్య, సతీష్‌కుమార్, కృష్ణవేణి, హరికృష్ణ పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలు, కళాశాలలు సెలవులు ప్రకటించి బీసీ బందుకు సంపూర్ణ మద్దతు తెలిపాయి. ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయులు హాజరు కాగా బీసీ సంఘాల నాయకులు విద్యార్థులను ఇళ్లకు పంపించారు. ఉపాధ్యాయులు మాత్రం సాయంత్రం వరకు పాఠశాలల్లోనే గడిపారు.

● బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించాలంటే బీసీలు ఏకం కావాలని ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ అధ్యక్షుడు బెక్కం జనార్దన్ అన్నారు. పీయూలోని అన్ని విద్యార్థి సంఘాలు, ఉమ్మడి జిల్లా జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో పీయూలో బంద్ నిర్వహించారు. పీయూలోని ఎంఈడీ సెమిస్టర్ పరీక్షల, తరగతులు బహిష్కరించి ఫార్మసీ కళాశాల నుంచి ప్రధాన గేటు వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నా చేపట్టారు. లక్ష్మన్, రమేష్, ప్రభాకర్, అధ్యాపకులు డాక్టర్ భూమయ్య, గాలెన్న పాల్గొన్నారు.

● బీసీ బంద్‌లో భాగంగా ఉదయం 6 గంటలకే రోడ్డు మీదికి వచ్చిన నాయకులు, పోలేపల్లి సెజ్‌లోని ఫార్మ పరిశ్రమలకు వెళ్లే వాహనాలను నిలిపివేసారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పాల్గొని బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేశారు. సిగ్నల్‌గడ్డతో పాటు మాచారం వద్ద వాహనాలను అడ్డుకున్నారు. ద్విచక్రవాహనాలపై తిరుగుతూ దుకాణాలను బంద్ చేయించారు. సిగ్నల్‌గడ్డ, నేతాజీచౌరస్తా, జడ్చర్ల న్యూ బస్టాండు ఎదుట ధర్నా నిర్వహించారు. జడ్చర్ల క్రాస్‌రోడ్డు వద్ద హైదరాబాద్, కర్నూల్ వైపు వెళ్లే ప్రైవేట్ వాహనాల టైర్లలో గాలి తీశారు. కృష్ణయాదవ్, యాదయ్య, మురళి, రేణుక, బాలవర్ధన్‌గౌడ్, శ్రీనివాసులు, ప్రణీల్‌చందర్, శ్రీకాంత్, సత్తయ్య, కృష్ణయ్య, జహంగీర్, చంద్రమోహన్, రమేశ్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

● భూత్పూర్‌లో మునిసిపల్ మాజీ చైర్మన్ బస్వరాజుగౌడ్ ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ ర్యాలీ అనంతరం చౌరస్తాలో ధర్నా చేపట్టారు. బీసీ సంఘం నాయకులు మురళీధర్‌గౌడ్, నారాయణగౌడ్, అశోక్‌గౌడ్, ప్రేమ్‌కుమార్, నరేష్, వెంకటయ్య, సత్యనారాయణ, మల్లేష్, రాకేష్, షాకీర్, జాకీర్, యాదగిరి పాల్గొన్నారు. రాజాపూర్ మండల కేంద్రంలో నాయకులు సత్యనారాయణ, శ్రీశైలంయాదవ్, కృష్ణయ్య, నరహరి, సత్యయ్య, రామకృష్ణ, రమణ, రమేష్, శ్రీనివాస్‌లు, లింగం, లక్ష్మయ్య ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. నవాబ్‌పేట మండల కేంద్రంలో ఆయా పార్టీల నాయకులు వ్యాపార సంస్థలను మూసివేయించి నిరసన తెలిపారు. అంబేడ్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకుడు నర్సింహులు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు రవీందర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, గణేష్‌చారి, టీడీపీ నాయకుడు అంజయ్య అంబేడ్కర్ విగ్రహానికినివాళి అర్పించారు. గండీడ్ మండల కేంద్రంలో అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై బైఠాయించి బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం చేస్తామన్నారు. మహ్మదాబాద్, కోయిలకొండ మండల కేంద్రాల్లో బీసీ జేఏసీ, అఖిలపక్ష నాయకులు నిరసన తెలిపారు. మిడ్జిల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్, బీజేపీ, బీసీ సంఘాల నాయకులు మద్ధతుని చ్చారు. అంతకుముందు కాంగ్రెస్ నాయకులు తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ పులిరాజుకు వినతిపత్రం అందజేశారు. హన్వాడ మండల కేంద్రంతో పాటు వేపూర్, మునిమోక్షం, చిన్నదర్పల్లి గ్రామాల్లో పోటాపోటీగా ధర్నాలు చేపట్టారు. హన్వాడలో మహబూబ్‌నగర్, తాండూర్ రహదారిపై ధర్నా, ర్యాలీ నిర్వహించారు. దుకాణలు, పాఠశాలలు బంద్ చేయించారు. ఆయా పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, మహేందర్, లింగన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బాలరాజు పాల్గొన్నారు. బీసీ బంద్ కారణంగా తహసీల్దార్, ఇతర కార్యాలయాలు సమయానికి తెరుచుకున్నప్పటికీ అధికారులు ఆలస్యంగా విధులకు హాజరయ్యారు. దీంతో లబ్ధిదారులు వేచి చూశారు.


పీయూలో తరగతులు బహిష్కరించిన బీసీ జేఏసీ చైర్మన్ బెక్కం జనార్దన్

డిపోలకే పరిమితమైన బస్సులు

మహబూబ్‌నగర్ టౌన్ : బీసీ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం తెలపడంతో ఉదయం 4 గంటల నుంచే బీసీ జేఏసీ నాయకులు బస్టాండ్ ప్రధాన గేట్ల ఎదుట బైఠాయించడంతో బస్సులు డిపోలకే పరితమయ్యాయి. మునిసిపల్ మాజీ చైర్మెన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, పట్టణంలో అన్ని దుకాణాలను మూసి వేయించారు. టీడీపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో పెట్రోల్ బంక్‌లు, దుకాణాలు మూత పడ్డాయి. ఉద్యోగులు విధులకు సొంత వాహనాలపై వెళ్లారు. సొంతత పనుల మీద బయటికి వెళ్లేవారు ఆటోల ను ఆశ్రయించారు. 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో చట్టం తీసుకరావాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. బీసీ రిజర్వేషన్ల అమలుకు టీడీపీ కట్టుబడి ఉందని ఆపార్టీ నాయకులు పేర్కొన్నారు. బాలానగర్, మూసాపేట, అడ్డాకుల మండల కేంద్రాల్లో కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు చంద్రశేఖర్, శ్రీహరి, మాజీ ఎంపీపీ కృష్ణయ్య, బీసీ పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షుడు తిరుపతయ్యగౌడ్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. చిన్నచింతకుంట అన్ని రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మకూరు, హైదరాబాద్ ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు.


భూత్పూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బీసీ సంఘం నాయకులు


మూసాపేట తహసీల్దార్ కార్యాలయాన్ని బంద్ చేయిస్తున్న కాంగ్రెస్ నాయకులు


గండీడ్ మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించిన అఖిల పక్షం నాయకులు

చట్టాలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి నిహారిక

జడ్చర్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జడ్చర్ల మండల న్యాయసేవ సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నిహారిక అన్నారు. జడ్చర్ల పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం అంతర్జాతీయ బాలికాదినోత్సవం సందర్భంగా న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, సాధించాలనే తపనతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా బాల్య వివాహ నిషేధ చట్టం, లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం, బాలకార్మిక చట్టం, 14 సంవత్సరంలోపు వారికి నిర్బంధ విద్య, మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి నుంచి విముక్తి, సైబర్‌నేరాలపై చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ముద్దాసిర్, జడ్చర్ల బార్ అసో సియేషన్ అధ్యక్షుడు మాలిక్ షాకీర్, న్యాయవాదులు విశ్వేశ్వర్, ప్రశాంత్‌కుమార్, సాహితిరెడ్డి, శంకరాచారి, పురుషోత్తంరావు, పాండుకుమార్, రాములు పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్లపై విచారణ

జడ్చర్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ల అంశంపై శనివారం జడ్చర్ల సీఈవో వెంకట్‌రెడ్డి విచారణ చేపట్టారు. మండలంలోని పోలేపల్లి శివారులోని పోలేపల్లి సెజ్‌లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు కేటాయించిన ప్లాట్లను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిబంధనలు ఉల్లంఘించి, ఇళ్ల నిర్మాణం లేకున్నా, ఉన్నట్లుగా తప్పుడు ఇంటి నెంబరుతో అక్రమంగా రిజిస్ట్రేషన్ల చేసుకున్నారంటూ గ్రామస్థుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. సర్వే నెంబరు 458, 459లలో నిర్వాసితులకు ప్లాట్లను కేటాయించారని విచారణకు వచ్చిన జడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డికి యువజన సంఘాల నాయకులు వివరించారు. నిర్వాసితులకు కేటాయించిన ప్లాట్లలో ఇంటి నిర్మాణాలు లేకున్నా, నిర్మాణం చేపట్టినట్లుగా, తప్పుడు పత్రాలను సృష్టించి చేసుకున్న రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్చర్ల ఎంపీడీవో విజయ్‌కుమార్, ఎంపీవో సరోజ, యువజన సంఘాల నాయకులు ఉషాని సత్య, కొంగలి రామస్వామి, కందూరి యాదయ్య, దేపల్లి నరసింహ, నరేశ్ పాల్గొన్నారు.


నిర్వాసితుల ప్లాట్ల అంశంపై విచారణ చేపట్టిన జడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి

విజయవంతమైన క్యాంపస్ ఎకోబజార్

జడ్చర్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకోక్లబ్, తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన క్యాంపస్ ఎకో బజార్ విజయవంతమైంది. ఈ క్యాంపస్ ఎకో బజార్‌లో గ్రీన్‌ఫుడ్ స్టాల్స్ పునర్వినియోగ కళాత్మక నమూనాలు, పునరుత్పాదక శక్తి మోడల్స్, విద్యార్థుల స్టార్టప్‌లు, సంప్రదాయ ఉత్పత్తులు, సాంద్రప్రదాయ పిండి వంటలు, ఫ్యాషన్, గృహోపకరణ ఉత్పత్తుల విభాగంలో 51 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఎకో బజార్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుకన్య, వైస్ ప్రిన్సిపల్స్ శ్రీనివాసులు, నర్మద జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రారంభించారు. క్యాంపస్ ఎకో బజార్‌ను ఎస్పీ జానకి, డీఎస్పీ గిరిబాబు, జడ్చర్ల సీఐ కమలాకర్, జడ్చర్ల మండల విద్యాధికారి మంజులాదేవితో పాటు సుమారు 1000 మంది సందర్శకులు తిలకించారు. ఎకోక్లబ్ కన్వీనర్ ఇష్రత్ సుల్తానా, సమన్వయకర్త డాక్టర్ సదాశివయ్య, మాధురి, రాజేశ్వరీ, ప్రవీణ్, రాఘవేందర్‌రెడ్డి, లత, విక్రమ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


ఎకో బజార్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తిలకిస్తున్న ఎస్పీ జానకి

'ప్రజాబాట'లో సమస్యల గుర్తింపు


ప్రజాబాటలో పాల్గొన్న డీఈ లక్ష్మణ్‌నాయక్, ఏడీ తౌర్యానాయక్

పాలమూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : టీజీ ఎస్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో ప్రతీ మంగళ, గురు, శనివారం 'ప్రజాబాట' చేపట్టి విద్యుత్ సమస్యలు గుర్తించి పరిష్కరిస్తామని డీఈ లక్ష్మణ్‌నాయక్ పేర్కొన్నారు. శనివారం టౌన్-2, టౌన్-3 ఏరియాల్లో ఏడీ తౌర్యానాయక్, ఏఈలు ఆదిత్య, అరుణ్‌నాయక్‌తో కలిసి పర్యటించారు. ఉదయాన్నే స్థానికులతో కలిసి కాలనీల్లో పర్యటించి సమస్యలు గుర్తించి వెంటనే సదరు గుత్తేదారుకు సూచించారు. పాల్‌సాబ్ గుట్ట ఏరియాలో ఓవోల్టేజ్ సమస్య ఉందని గుర్తించి ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఏదైన విద్యుత్ సమస్య ఉంటే ఏఈ, ఏడీ, డీఈ నెంబర్లకు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు ప్రవీణ్‌కుమార్, శ్రీధర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు

చిన్నచింతకుంట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అమ్మాపురం గ్రామ సమీపంలోని కురుమూర్తి స్వామి వారి హుండీని శనివారం లెక్కించారు. ఇందులో రూ.4,48,248 ఆదాయం వచ్చిందని ఆలయ కమిటీ చైర్మన్ గోవర్దన్‌రెడ్డి, ఈవో మధనేశ్వర్‌రెడ్డి లు తెలిపారు. కురుమూర్తి వెంకటేశ్వర్‌రెడ్డి, సేవా సమితి పాలక మండలి సభ్యులు భాస్కరాచారి, కమలాకర్, నాగరాజు, బాదం వెంకటేశ్వర్లు, గోపాల్, భారతమ్మ, ఆలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

హెపటైటీస్-బీ పై అవగాహన అవసరం


మాట్లాడుతున్న డాక్టర్ వివేక్‌సాగర్

మహబూబ్‌నగర్ వైద్యవిభాగం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లాలో చాపకింద నీరులా హెపటైటీస్-బీ వ్యాప్తి చెందుతుందని, దానిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉందని ప్రముఖ గ్యాస్ట్రో ఎంటాలజిస్టు డాక్టర్ వివేక్‌సాగర్ అన్నారు. శనివారం పట్టణంలోని వివేక్ గ్యాస్ట్రో ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెపటైటీస్ వైరస్ ఏ,బీ,సీ,డీ అనే రకాలుగా ఉంటుందని, ఇది కాలేయంపై ప్రభావం చూపుతుందన్నారు. శారీరకంగా కలవడం, సూదులు, సిరంజీల వల్ల శరీరంలోకి వైరస్ వస్తుందన్నారు. ఇందులో ఏ, డీ రకం వైరస్ వల్ల నష్టం కాదని, బీసీ వైరస్ వల్ల మనిషి చావు వరకు వెళ్లే ప్రమాదం ఉంటుందన్నారు. ఈ వైరస్‌ను హెచ్‌బీఎస్‌ఏజీ అనే పరీక్ష ద్వారా గుర్తిస్తారని, ఇందులో పాజిటివ్ వచ్చిన వారికి ఈ-యాంటిజెన్, వైరల్ లోడ్ పరీక్షలు చేసి నిర్ధారిస్తారని పేర్కొన్నారు. దీన్ని అక్యూట్ హెపటైటీస్, క్రానిక్ హెపటైటీస్‌గా విభజించి చికిత్స అందిస్తామన్నారు.